ప్రమాదం అందుకే ఇంతగా చెప్తున్నా మీ యిష్టం మీరేంచేసినా సరే?' తను చెప్పదల్చుకున్నది ఇంకేమీ లేదు అన్నట్టుగా సంభాషణ ముగించి అక్కడి నించి కదిలింది జానకి

జగన్నాధంగారి మనస్సు సుభద్రమ్మని గురించిన ఆలోచనలతో నిండింది

ముప్పై ఏళ్ళనాటి మాట జానకి ఆ యింటి కోడలుగా అడుగు పెట్టి ఇంకా ఏడాది దాట లేదు జగన్నాధంగారు వృత్తిపరంగా ఇంకా శైశవదశలోనే ఉన్నారు అదేమి దురదృష్టమో జానకి ఆరోగ్యం మొదటి నించీ అంతంత మాత్రంగానే ఉండేది తను వ్యాపార వ్యవహారాల మీద ఊళ్ళు తిరుగుతూ ఉంటే ఇంటి దగ్గిర జానకిని నమ్మకంగా అంటిపెట్టుకుని సేవ చేసే మనిషి ఎవరైనా దొరుకుతారేమోనని ఆయన వెతుకుతున్న రోజుల్లో సుభద్రమ్మ ఆ యింటి వంటమనిషిగా అడుగు పెట్టింది జగన్నాధంగారికి సుభద్రమ్మని చూడగానే సానుభూతి సద్భావమూ కలిగాయి సుభద్రమ్మ కూడా తొందరలోనే ఆ యింట్లో మనిషిలా కలిసి పోయింది జగన్నాధాన్ని తన తమ్ముడిగానూ, జానకిని తన మరదలుగానూ చెప్తూ ఉండేది సుభద్రమ్మ ఇంటి పనుల్లో తెలివితేటలూ మాటల్లో అణుకువా ఆప్యాయతా, అన్నింటినీ మించి వంట పనిలో నైపుణ్యమూ సుభద్రమ్మ స్థానాన్ని ఆ యింటిలో సుస్థిరం చేశాయి ఆవిడ వచ్చాక జానకికి ఇంటి బెంగ తీరింది ఇక జానకికి నెల తప్పినప్పుడల్లా సుభద్రమ్మ జానకి గురించి తీసుకునే శ్రద్ధ ఇంతా అంతా కాదు పుట్టిన బిడ్డకి ఆర్నెల్లు దాటేదాకా జానకిని అటు పుల్ల తీసి ఇటు పెట్టనిచ్చేది కాదు జానకికి ఏదైనా అనారోగ్యం చేస్తే ఆ సమయంలో పసిపిల్లల సంరక్షణ భారం కూడా పూర్తిగా సుభద్రమ్మే చూసుకునేది ఇంతగా తమ కుటుంబానికి సేవలు చేస్తున్న సుభద్రమ్మకి ఏవిస్తే ఋణం తీరుతుంది? అని జగన్నాధం దంపతులు అనుకున్న సందర్భాలు కూడా లేకపోలేదు

గడిచిన ముప్పై ఏళ్ళలో ఆయన వ్యాపారం మూడు పువ్వులూ ముప్పై కాయలుగా అభివృద్ధి చెందింది పెద్ద కొడుకూ, పెద్ద కూతురూ పెళ్ళిళ్ళై వేరే ఊళ్ళల్లో ఉంటున్నారు రెండో కొడుకూ రెండో కూతురూ కాలేజీ చదువులకి వచ్చారు అన్ని విధాలా ఆ కుటుంబంలో సుఖం పెరిగింది సంపద పెరిగింది వాటితో పాటే సుభద్రమ్మ వయస్సూ పెరిగింది తగ్గిందల్లా ఆవిడ ఒంట్లో ఓపికా ఆరోగ్యమూ మాత్రమే

సుభద్రమ్మ – తనకి ఇంతగా ఆలోచించవల్సిన సమస్య అవుతుందని జగన్నాధంగారు ఏనాడు అనుకో లేదు ఆవిడయందు ఎంతగా కృతజ్ఞత ఉన్నప్పటికీ, తరం మారుతోందనీ పొద్దు వాలుతోందనీ గ్రహించలేని స్థితిలో లేరాయన సుభద్రమ్మని తన యింటి నించి పంపించినప్పటికీ ఆవిడ గురించీ, ఆవిడ ఆరోగ్యం గురించీ శ్రద్ధ తీసుకునే సంరక్షకు లెవరికైనా అప్పగించాలని ఆయన తపన శానిటోరియంకో, సంక్షేమ గృహానికో పంపించే ఆలోచన ఆయనకి నచ్చ లేదు అందుకే- ఆవిడని ఎక్కడికి పంపించాలి? ఎప్పుడు పంపించాలీ అనే ప్రశ్నలతో సతమతమౌతూ నిద్రలోకి జారారు –

చూస్తూ ఉండగానే నెల రోజులు గడిచి పోయాయి వేసవి సెలవలకి కూతురూ అల్లుడూ, ట్రాన్స్ఫర్ మీద కొడుకూ కోడలూ మనవళ్ళు మనవరాళ్ళూ అంతా రావటంతో ఇల్లంతా ఒకటే సందడిగా ఉంది ఉదయమే టిఫిన్, కాఫీ ముగించి వరండాలో కూర్చుని పేపరు చదువు తున్నారు జగన్నాధంగారు అంతలోనే ఇంట్లోంచి రేవతి గొంతు తారాస్థాయిలో వినిపించింది రేవతి ఆయన పెద్ద కూతురు విషయ మేమిటో తెల్సుకునేందుకు లోపలికి వెళ్ళిన జగన్నాధంగారికి కూతురు మనవడినీ, మనవరాలినీ రెండు చెంపలూ వాయించి గట్టిగా మందలిస్తున్న దృశ్యం కంటబడింది

ఏమ్మా? ఏం చేశారు? అలా కొడుతున్నావ్? అడిగా రాయన ఆమెని వారించే ప్రయత్నంలో

చూడండి నాన్నా ఆ ముసలావిడ ఉంటున్న పెంకు టింట్లోకి వెళ్ళద్దర్రా అని ఎన్నిసార్లు చెప్పినా బుద్ధి లేదు వీళ్ళకి ఇంత ఇల్లూ ఇంత మంది మనుషులూ ఉంటే వీళ్ళ ఆటలకి చాలట్లేదు ఎప్పుడూ ఆ ముసలమ్మ చుట్టూ ఆ గదిలోనే ప్రదక్షిణలు పోనీ పిల్లలకి తెలియకపోతే ఆవిడకైనా తెలియక్కర్లా? తనరోగం వాళ్ళ కంటుతుందేమోననే ఆలోచన ఉండద్దూ? మేము ఇక్కడ ఉన్న నాళ్ళో జాలూ కాస్త ఆ తలుపులు మూసుకుని లోపలే ఉండవమ్మా అని ఒచ్చిన రోజునే చెప్పాను వింటేగా? ఆవిడ ఎప్పుడూ తలుపులు తెరిచిపెట్టి ఉంచటమూ పిల్లలు అందులోకి దూరటమూ- ప్రతిక్షణం వీళ్ళకి కాపలా కాయలేక ఛస్తున్నాను ఇక్కడి పరిస్థితి ఇలా ఉందని తెలిస్తే, ఈ సెలవలకి పిల్లలని తీసుకుని మా బావగారింటికి బెంగుళూరైనా వెళ్ళేవాళ్ళం అన్నయ్యా వదినా కూడా వచ్చారని వచ్చాం కానీ

ప్రవాహంలా సాగుతున్న రేవతి మాటలు వింటూ ఏం చెప్పాలో తోచలేదు జగన్నాధంగారికి మండే వేసవి కాలంలో పెంకుటింట్లో తలుపులు మూసుక్కూర్చోవటం ఎంత కష్టమో రేవతికి తెలియదా? అని ఒక్క క్షణం విస్తుపోయారాయన కూతురు ధోరణి ఇలా ఉంటే కొడుకూ కోడలూ కూడా వచ్చినప్పట్నుంచీ ఆవిడమీద ఎందుకో ఒకందుకు రుసరుసలాడూ ఉండటం కూడా ఆయన గమనించక పోలేదు ఆయన దృష్టి పెరట్లో పెంకుటి వసారా ముందు తలవంచుకుని కళ్ళు తుడుచుకుంటున్న సుభద్రమ్మ మీద నిలిచింది ఆ క్షణంలో ఆవిడపట్ల సానుభూతితో ఆయన హృదయం ద్రవించింది ఎంత మారిపోయింది ఈవిడ స్థితి? ఒకప్పుడు తమ దంపతుల సేవకోసం భగవంతుడు పంపిన దేవతలా ఈ యింట అడుగుపెట్టిన వ్యక్తి ఈనాడు వయోభారంతో, అనారోగ్యంతో చిక్కి శల్యమై నిన్నగాక మొన్న పుట్టిన వాళ్ళ నిందలకి బదులు చెప్పలేక రోదిస్తూ నిలబడింది జానకి చెప్పిందే నిజం ఆవిడంటె తమకి ఉన్న అభిమానం పిల్లలకి లేదు, ఉండదు వాళ్ళ దృష్టిలో ఆవిడ ఈ యింట్లో ఒక పనికిరాని వస్తువు వాళ్ళ కోపతాపాల నించి సుభద్రమ్మని ప్రతిక్షణం రక్షించాలని ప్రయత్నిస్తే ఇంటి వాతావరణమే చెడుతుంది ఆవిడని వీలైనంత తొందరగా ఇక్కణ్ణించి పంపించెయ్యటమే అందరికీ మంచిది- ఆలోచనలు అంతదాకా వచ్చాక ఎక్కడికి? అన్న ప్రశ్నకి జవాబు తోచక



నిట్టూరిస్తూ బైటకి కదిలారు జగన్నాధంగారు

సాయంత్రం – బైట లాన్‌లో కూర్చుని టీ తాగుతూంటె పెద్ద కొడుకు వేణు సమీపించాడు అతని ముఖం చూస్తూనే ఏదో ముఖ్యమైన విషయమే ఉందని ఊహించా రాయన ఆయన ఊహ తప్పుపోలేదు

మేము మా ఆఫీస్ దగ్గర్లో వేరే ఇల్లు అద్దెక తీసుకుని ఉందామనుకుంటున్నాం నాన్నా చెప్పాడు వేణు

జగన్నాధంగారికి కొడుకు ఆంతర్యం అర్ధమైంది ఆగ్రహాన్ని అణుచుకుంటూ అడిగారు ఏం ఈ యిల్లు ఇరుగ్గా ఉందా? ఇక్కడ సుఖంగా లేదా?

అదేం కాదు ఆఫీసుక దగ్గరగా ఉందామని అంతె నసగాడు వేణు

మనస్సులో ఉన్నది సూటిగా చెప్పవేం? నువ్వు ఇల్లు మారదామను కుంటున్నది ఆ ముసలావిడ ఈ యింట్లో ఉందనేకదూ?

ఆ! అందుకే తప్పా? ఉక్రోషంగా అడిగాడు వేణు ఎల్లల ఆరోగ్యం గురించి మి కోడలు ఆందోళన చెందుతోంది మీరెమో ఆ ముసలావిడని ఇంట్లోంచి బైటకి పంపించరు రేపు ఆ రోగం కొంపలో మరెవరికైనా అంటుకుంటె తప్ప మీకు తెలిసిరాదు కోపంగా అంటున్న వేణుని చూసి నిర్విణ్ణుడయ్యా రాయన

రేపు నాకో మి అమ్మకో ఏదైనా జబ్బు చేస్తె మమ్మల్ని కూడా అలానె వదిలించు కుంటారన్నమాట

అసందర్భంగా మాట్లాడకండి మాకు మీరూ ఆవిడా ఒకటి ఎలా అవుతారు? అయినా ఇలాటి వాదనలన్నీ అనవసరం మేము వేరే యింటిక వెళ్ళామని నిర్ణయించుకున్నాం అంతే! విసురుగా అనేసి బైటకి నడిచాడు వేణు

ఆ రాత్రి జానకితో కూడా వాదన తప్పలేదాయనక

ఇదేం చోద్యమండీ? సంవత్సరాల తరబడి ఎక్కడెక్కడో తిరిగి, ఇప్పుడు వాళ్ళ కాళ్ళూ వీళ్ళ కాళ్ళూ పట్టుకుని ఈ ఊరు ట్రాన్స్‌పర్ చెయించుకుని, తీరా ఈ ఊరొచ్చాక, వాళ్ళొక యింట్లోనూ, మనమొక యింట్లోనూనా?

ఏం చెయ్యమంటావ్ మరి? సుబద్రమ్మ ఇంట్లో ఉంటే వాళ్ళు ఇక్కడ ఉండరుట ఇన్నాళ్ళూ మననే నమ్ముకుని చాకిరీ చేసిన మనిషిని, మరె దిక్కూలేని ముసలిదాన్ని ఇలాటి పరిస్థితుల్లో ఎక్కడికి పంపాలో ఎలా పంపాలో నాకు తోచట్లేదు ఆవిడ బాగోగులు చూసుకునే మరో వ్యక్తి

ఎవరైనా ఉంటే

అలాటి వ్యక్తి ఎవరైనా ఉంటె వాళ్ళ దగ్గిరకి సుబద్రమ్మగారిని పంపించ నానికి మీకు అబ్యంతరం లేదుగా? చటుక్కున అగింది జానకి

విస్మయంగా చూశ ు జగన్నాధంగారు మనం తప్ప ఎవరున్నారు? ఆవిడ గురించి ఆ మాత్రం

ఈ బ్రతుకుకీ గెలుపుచాలు

పట్టించుకునేవాళ్ళు?

మీకు తెలియదు కొద్ది రోజుల క్రితందాకా నాక్కూడా తెలియదు ఆ మధ్యన మాటల సందర్భంలో ఆవిడే చెప్పింది ఆవిడమేనల్లుడొకడు హైదరాబాద్‌లో ఏదో కంపెనీలో వాచ్‌మన్‌గా వేస్తున్నాడుట ఒకప్పుడు ఈవిడ అతనికి చాలా సాయం చేసింది తనకున్న కొద్దిపాటి భూమినీ నగలనీ అతనికేయిచ్చిందిట అతను హైదరాబాద్‌లో ఇల్లు కట్టుకుంటానంటె మీరిచ్చిన జీతం నించి కూడబెట్టిన సొమ్ముని కూడా అతనికే పంపిందిట కాని

కానీ ?

కానీ వాడొక కృతజ్ఞతలేని పశువు కొన్నాళ్ళ క్రిందట ఈవిడ వాడికొక ఉత్తరం రాసిందిట ఒంట్లో సత్తువైపోతోందీ. చివరి రోజుల్లో నీ దగ్గిరకి వచ్చి ఉందామను కుంటున్నానూ అని కానీ ఆ పశువు ఎట్టి పరిస్థితుల్లోనూ నా యింటికి రావద్దు, నిన్ను భరించటం నావల్ల కాదు అని నిష్కర్షగా జవాబిచ్చాడుట పది రోజుల క్రితం ఆ ఉత్తరం వచ్చినప్పుడు నాకు చూపించి కళ్ళ నీళ్ళు పెట్టుకుందావిడ

మరి అలాటి వెధవ దగ్గిరకి ఈవిడని ఎలా పంపుతాం?

నవ్వింది జానకి ఇంత అమాయకులు ఇన్ని వ్యాపారాలు ఎలా చేస్తున్నారండీ? వాడు రాసిన ఉత్తరాన్ని బట్టి వాడెలాటివాడో తెలియట్లేదూ? డబ్బు పడేస్తె అలాటివాళ్ళు దేనికైనా తలూపుతారు మీరెందుకు మీరూరుకోండి నేను రేపె వేణుని హైదరాబాద్ పంపుతాను, సుబద్రమ్మగారు బ్రతికున్నంత కాలమూ ఆవిడ బాధ్యత వాడు తీసుకునేటట్టు ఏదో ఒకరకంగా ఒప్పించి వస్తాడు

భార్య చెప్పిన దానికి మౌనంగా తన అంగికారాన్ని తెలిపారు జగన్నాధంగారు జానకి సూచనమీద ఆ రోజె హైదరాబాద్ వెళ్ళి మర్నాటి రాత్రికి తిరిగి వచ్చాడు వేణు వెళ్ళిన పని ఏమైంది అన్నట్టు చూశారు జగన్నాధం దంపతులు

నాన్నా సమస్య పరిష్కారమైనట్టె సుబద్రమ్మగారి మేనల్లుడిని కలిసి పరిస్థితి చెప్పాను ఆవిడ భారం తను తీసుకోలేననీ, తనది చిన్న యిల్లూ పెద్ద కుటుంబం అనీ తనకి వచ్చేది తనకె చాలట్లేదనీ చీద అరుపులు అరిచాడు వాడొట్టి డబ్బు మనిషని మాటల్ని బట్టి అర్ధమైంది సుబద్రమ్మగారి సంరక్షణబారం తీసుకునేట్టైతే మొదట ఒక అయిదు వేలూ, తర్వాత నెల నెలా

రెండొందలూ పంపె ఏర్పాటు చేస్తానని చెప్పగానె ఎగిరి గంతేసి ఒప్పుకున్నాడు

గాఢంగా నిట్టూర్చారు జగన్నాధంగారు సరే సుబద్రమ్మకి ఈ విషయాలు రేప్పొద్దున నేనూ మీ అమ్మా నెమ్మదిగా వివరించి చెప్తాం నువ్వు వెళ్ళి పడుకో వేణుని పంపించి నిద్రకుపక్రమించిన జగన్నాధంగారికి సుబద్రమ్మ సమస్యకి పరిష్కారం దొరికినందుకు సంతృప్తి ఈ పరిష్కారం సరైనదేనా అనె సందేహమూ చెరొక వైపునించి నిద్రపట్టకుండా చేశాయి –

మర్నాటి ఉదయం – ఎవరో తట్టి లేపుతూంటె మెలకువ వచ్చింది జగన్నాధంగారికి లేచి కూర్చునేసరికి ఎదురుగా తప్పు చేసిన వాడిలా తలదించుకుని వేణు అతని వెనకాల జానకీ, రేవతీ సుజాతా గంభీరవదనాలతో కనిపించారు ఎమిట్రా? ఏమైంది? ఏం జరిగిందో అర్ధంకాక ఆందోళనగా అడిగారు

ప్రమాదమేమీ జరగలేదు నాన్నా కానీ కానీ సుభద్రమ్మగారు నిన్న రాత్రే ఇల్లు విడిచి వెళ్ళిపోయారు ఆవిడ గదిలో ఈ ఉత్తరం మీకు రాసింది కనిపించింది

వేణు చేతిలోని కాయితాన్ని అందుకున్నారు జగన్నాధంగారు వణికే చేతులతో వంకర టింకరగా వ్రాయబడిన అక్షరాల వెంట పరిగెత్తింది ఆయన దృష్టి

నాయనా జగన్నాధం

ఇన్ని సంవత్సరాలు నీకు అక్కగారిగా భావించుకుంటూ నీ కుటుంబంలో ఒకరిగా ఉండి ఇప్పుడు ఇలా చెప్పకుండా వెళ్ళిపోతున్నందుకు క్షమించు ముందుగా చెప్తె నువ్వు వెళ్ళ నివ్వవేమోననే ఇలా రహస్యంగా నిష్క్ర మిస్తున్నాను ఇన్ని సంవత్సరాలుగా మీరు అడగనిదీ నేను చెప్పనిదీ అయిన నా గతం గురించి మీకు చెప్పటానికి ఇదే నాకున్న చివరి అవకాశం

పచ్చి పల్లెటూళ్ళో పుట్టి పెరిగినదాన్ని నేను అప్పటి పద్ధతులని బట్టి నాకు ఊహ రాకముందే పెళ్ళి చేశారు మా పెద్దలు తల్లితండ్రులు చిన్ననాటనే పోవటంచేతా అన్నగారు బాధ్యతపట్టని వాడవటం చేతా చిన్న వయసులోనె అత్తవారింటికి వెళ్ళాను నా భర్త – నాకన్న పదిహేనేళ్ళు పెద్దవారు ఆయనకి లేని వ్యసనం లేదు అన్నిటితో పాటె స్త్రీలోలతి కూడా అత్తవారింట్లో ఎవరికీ అక్కర్లేనిదాన్ని నేను అత్త మామలు పోయాక నా భర్త నన్ను కూడా వదిలేసి ఎటో వెళ్ళి పోయారు ఎటుపోవాలో ఎలా బతకాలో తెలియక అయిష్టంగానె అన్నగారి దగ్గరికి చేరాను అక్కడ వదినగారి తిట్లని మొగుడొదిలేసిన దానివనే అవహేళనలనీ భరిస్తూ వాళ్ళకి ఊడిగం చేస్తూ – వాళ్ళు బైటకి పొమ్మనేంతదాకా గడిపాను వీధిన పడ్డ నాకు ఎలా బతకాలో ఎందుకు బతకాలో తెలియని

ధర్మపథం

ధ్యానబలం

ముక్తి పొందడానికి అనేక మార్గాలున్నవి ప్రతిభావంతులై, తత్త్వ విచారణ శక్తి కలవారు జ్ఞాన యోగ మార్గం ద్వారా కృతార్థులు కాగలరు ఆ యోగ్యత లేనివారు సత్కర్మల మూలంగా లక్ష్యాన్ని అధిగమిస్తారు ఆ కర్మలను ఆచరించడానికీ శక్తి లేని వారు కేవలం భక్తి యోగ మార్గాన్ని అవలంబిస్తే కృతార్థులు కాగలరు ఈ మార్గాలు విభిన్నంగా ఉన్నా, లక్ష్యం ఒక్కటే కాబట్టి, ఈ మూడింటికీ సమ ప్రాధాన్యం ఉన్నదని చాలామంది విద్వాంసుల అభిప్రాయం ఇది ఇలా ఉండగా మానవుడు తరించడానికి అనువైనది సన్యాసాశ్రమ స్వీకరణమే అని కొందరి అభిప్రాయం సంసారంలో పడి కొట్టుమిట్టాడుతున్న మానవుడికి ఐహికాల పైనే గాని ఆధ్యాత్మికంపై దృష్టి పోదనీ, అతడు తరించడం సాధ్యంకాదనీ వారి అభిప్రాయం కావచ్చు

కాని మానవులు గృహస్థులయి ఉండీ కూడా ముక్తిని పొందవచ్చును గృహస్థుడికి జీవితాంతమూ ఎన్నో సమస్యలు ఎదురవుతూ ఉంటాయి వాటిని గురించిన ఆలోచనలోనే కాలం గడుస్తుంది భగవచ్చింతనకు అవకాశం చాలా తక్కువ అయినా – ఏదో అవకాశం కల్పించుకొని సమయం దొరికినపుడల్లా భగవన్నామం స్మరిస్తూ సత్కార్యాలనే ఆచరిస్తూ ఉంటే చాలు అదే ఉత్తమ తరణోపాయం!

గృహస్థుడైనవాడు భగవద్ ధ్యాననిష్ఠుడై ఉండగలడా? అతడు తరించగలడా? అనే సందేహం నారదుడి మనస్సులో కలిగింది తానే గొప్ప ధ్యాననిష్ఠుడనని ఆ ముని అభిప్రాయం అతడు తన సందేహాన్ని శ్రీకృష్ణుడికి తెలియజేశాడు ఫలానా గ్రామంలో ఉన్న కర్షకుడి వద్దకు వెళ్ళి, వాడేమి చేస్తున్నదీ గమనించి రమ్మని ఆయన నారదుడితో అన్నాడు నారదుడు అక్కడికి పోయి చూడగా ఆ కాపు తన పనులతోనే మునిగి ఉన్నాడు కాని ప్రతీ పని ముందూ, నారాయణా, వాసుదేవా! 'కృష్ణా! రామా!" అని ఏదో ఒక నామం స్మరిస్తున్నాడు అంతకంటే విశేషం కానరాలేదు ఈ సంగతే నారదుడు కృష్ణునికి చెప్పాడు తనకు విశేషమేమీ తోచలేదనీ చెప్పగా కృష్ణుడు, ఒక చిన్న గిన్నె అంచుల వరకూ నూనె పోసి నారదుడికిచ్చి 'ఒక నూనె బొట్టయినా క్రింద పడకుండా జాగ్రత్తగా పట్టుకొని వూరు చుట్టి ర"మ్మని చెప్పాడు నారదుడు గిన్నె పయినే ధ్యానం ఉంచి, అతి కష్టం మీద నూనె చెదిరి నేలపై పడకుండా చూస్తూ, కృష్ణుని వద్దకు వచ్చాడు కృష్ణుడు "ఇలా వస్తూ, ఒకసారయినా నామస్మరణ చేశావా?" అని అడిగాడు "గిన్నెను చూసుకొనేదా? ధ్యానం చేసేదా?' అన్నాడు కృష్ణుడు నవ్వి "నీకే ఒక్కసారి కూడా – ఈ పనిలో నామస్మరణకు సాధ్యంకాలేదు ఆ కర్షకుడు ప్రతీ పని ముందూ నామస్మరణ చెయ్యడం విశేషం కాదా?' అని ప్రశ్నించగా, నారదుడు సిగ్గుతో తలవంచుకున్నాడు పనులు జరుపుతూ ధ్యానం చెయ్యడం ఉత్తమ గృహస్థ ధర్మం అతడు తరించగలడు

("గురువాణి" ఆధారంగా)

— బులుసు వేంకట రమణయ్య

స్తితి ఎప్పటికైనా నా బర్త నన్ను మళ్ళీ చేరదీస్తాడేమోననే స్త్రీ సహజమైన వెర్రి ఆశ ఎక్కడో అంతరాంతరాలలో రగులుస్తూ బతుకుమీద కోర్కె మిగిల్చింది పెద్దగా చదువూ లోకజ్ఞానమూ లేని నేను, ఎలా బతకాలో తెలియక సతమతమౌతూ మీ దరికి చేరాను మీ దంపతుల అన్యోన్యతనీ మంచితనాన్నీ చూశాక నాకు బతకాలనే కోరిక బలపడింది నా భర్త జాడ తెలియ లేదు ఆ కోరిక ఎండమావిగానే మిగిలినా, మీ దంపతుల ఆదరణ నాకు మనశ్శాంతిని ప్రసాదించింది

అయితే ఈ జీవితం ఇలా ప్రశాంతంగా ముగిసిపోవటం భగవంతుడికి ఇష్టం లేదేమో గత నెల రోజులుగా మీరు మథనపడుతున్న నా జీవితపు తుది మజిలీ గురించి నాక్కూడా చాలా రోజుల క్రితమే సంశయం కలిగింది కానీ ఏం చెయ్యను? విధిచేత తుదివరకూ శిక్షింపబడుతున్న దాన్ని జీవన సంధ్యాసమయాన తలదాచుకునే గూడు చూపిస్తాడెమోనని నేను నమ్ముకున్న నా మేనల్లుడు కూడా నేనివ్వగలిగిందంతా నా వద్ద నించి తీసుకుని ఇప్పుడు నా దారి నన్ను చూసుకోమన్నాడు

నిస్పృహతో విరక్తితో నిశ్చేష్టురాలినైన నేను, నన్ను గురించి మీ దంపతు లిద్దరూ ఎంతగా కలత చెందుతున్నారో గమనిస్తూనే ఉన్నాను చివరికి నా క్షేమంకోసం, ఒకప్పుడు నా బాధ్యతని తిరస్కరించిన నా మేనల్లుడికి పెద్ద మొత్తంలో డబ్బు ముట్టచెప్పటానిక్కూడా సిద్ధమైనారని తెలిశాక– నిజంగా అంతటి ఔదార్యానికి నేను అర్హురాలినేనా అనే సంశయం కలిగింది– అందుకే ఈ యింటి నించి నిష్క్రమిస్తున్నాను

బాబూ నిన్నటిదాకా నా జీవితం అడవిలో మోడు వంటిదనీ, నిష్ప్రయోజన మైనదనీ నిస్పృహ నన్ను ఆవరించుకుని ఉండేది కానీ నా గురించి మీరు పడుతున్న ఆందోళనా, చెయ్యబోతున్న త్యాగమూ తెలుసుకున్నాక, జీవితంలో అన్నిటా ఓడిపోయినా మీలాటి మంచి మనుషుల హృదయాలలో స్థానాన్ని గెల్చుకున్నాననే సంతృప్తి కలిగింది ఈ బ్రతుకుకీ గెలుపు చాలు నా శేష జీవితానికి ఆ సంతృప్తి చాలు ఎండిపోయిన ఆకు రాలటానికి ఎంతో కాలం పట్టదు దాన్ని గురించి విచారించటం అనవసరం నా గురించి ఆలోచించి బాధపడకండి నీకూ జానకికీ పిల్లలకీ ఆశీస్సులతో అభాగ్యురాలు – మీ అక్క–

జగన్నాదం కంటివెంట అశ్రువులు చూడటం అక్కడివారికి అదే మొదటిసారి □